జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం 17 నవంబర్ 2026 పేజీలు:17



కొత్తపల్లి సర్పంచ్, సెక్రటరీ అక్రమాలపై విచారణ జరిపించాలి

- రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి ఫిర్యాదు

ఊట్కూరు, నవంబర్ 16,(ప్రజాజ్యోతి):

నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మంత్రి వాకిటి శ్రీహరికి ఫిర్యాదు చేశారు.

మిగతా 2 లో



దళితుల ఐక్యత, ఆత్మగౌరవమే లక్ష్యం

- ఈ నెల 22న చలో నాగర్‌కర్నూల్ దళిత చైతన్య సభ.
- గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి.

పెబ్బేరు నవంబర్16 ప్రజాజ్యోతి

దళితుల ఐక్యత, ఆత్మగౌరవం,సామాజిక సమానత్వమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి అన్నారు. ఈ నెల 22న నాగర్‌కర్నూల్‌లో నిర్వహించనున్న చలో నాగర్‌కర్నూల్ దళిత చైతన్య సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు ఈరపోగు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన దళిత చైతన్య సభ గోడపత్రికను ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆవిష్కరించారు.

మిగతా 2 లో



ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణపై ముంబైలో పార్లమెంటరీ కమిటీ చర్చలు.!

- షిప్పింగ్ కార్పొరేషన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, మజగావ్ డాక్ సంస్థల్లో ఉద్యోగుల సంక్షేమంపై సమీక్ష
- పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ డాక్టర్ మల్లు రవి

మహబూబ్ నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ఉద్యోగ అవకాశాల్లో సమాన ప్రాతినిధ్యం కల్పించే అంశాలపై ముంబైలో నిర్వహించిన పార్లమెంటరీ కమిటీ అధికారిక పర్యటన, సమావేశాల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్ డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు.

మిగతా 2 లో



ఆపదలో చిన్నారులకు అండగా '1098'.!

- మహబూబ్‌నగర్ బస్‌స్టాండ్‌లో చైల్డ్ హెల్ప్‌లైన్ హెల్ప్ డెస్క్ ప్రారంభం
- తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికుల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు
-- కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

ఆపదలో చిక్కుకున్న చిన్నారులకు తక్షణ రక్షణ, భద్రత, అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'చైల్డ్ హెల్ప్‌లైన్ 1098' హెల్ప్ డెస్క్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బస్‌స్టాండ్‌కు నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని, ఈ క్రమంలో తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, వివిధ కారణాలతో ఆపదలో ఉన్న చిన్నారులను గుర్తించి వారికి తక్షణ రక్షణ కల్పించడంలో ఈ హెల్ప్ డెస్క్ కీలక పాత్ర పోషించాలని సూచించారు.

మిగతా 2 లో



ప్రజా వాణి ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలి

– జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 04,తగు న్యాయం సంబంధించిన అర్జీలు 04,కుటుంబ గొడవలు 02 మొత్తం పది అర్జీలను స్వీకరించి,ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అదనపు ఎస్పి ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో 11 ఫిర్యాదులు స్వీకరణ – జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

ప్రజల నుండి స్వీకరించిన పిర్యాదుల పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ అన్నారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 11 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. తద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం పెరుగుతుందని అన్నారు. అలాగే గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ



సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. సోమవారంవచ్చిన ఫిర్యాదుల్లో భూ వివాదాలకు సంబంధించినవి -- 04, భర్త హరాస్మెంట్ కు సంబంధించి -- 01, గొడవలకు సంబంధించి-02, అప్పుగా డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని -01, కొడుకులు అన్నం పెట్టడం లేదని -01, ఇతర అంశాలకు సంబంధించినవి -- 02 ఫిర్యాదులు ఉన్నాయి. అని అన్నారు.ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ మొగిలయ్య, అలంపూర్, గద్వాల్ సర్కిల్ అధికారులు పాల్గొన్నారు.

దళితుల ఐక్యత, ఆత్మగౌరవమే లక్ష్యం.

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో దళితులకు సముచిత గౌరవం, సమాన అవకాశాలు కల్పించడంతోపాటు వారి అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. దళిత సమాజం ఐక్యంగా ఉండి హక్కుల సాధన, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధించడంలో దళిత చైతన్య సభలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ నెల 22న నాగర్‌కర్నూల్‌లో జరిగే సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొన్ని వెంకటేష్, రాష్ట్ర నాయకులు గంధం రాజా శేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గంధం రంజిత్, పెబ్బేరు మండల అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి, టౌన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, పెబ్బేరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారపోగు వెంకటేష్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరశురామ్, శ్రీరంగాపురం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో చిన్నారులకు అండగా '1098'.!

మొదటిపేజీ తరువాయి



చిన్నారుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హెల్ప్ డెస్క్ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, సిబ్బంది విధుల నిర్వహణకు సంబంధించి స్పష్టమైన షిఫ్ట్ చార్ట్ రూపొందించి అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

బాలల భద్రతకు 1098 భరోసా

చిన్నారులు ఎక్కడైనా ఆపదలో ఉన్నా, తప్పిపోయినా, బాల కార్మికత్వానికి గురైనా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ద్వారా సహాయం కోరవచ్చు. చిన్నారుల రక్షణ, సంరక్షణలో ఈ వ్యవస్థను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, బాలల భద్రత సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఈ కార్యక్రమం ద్వారా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి, ఆర్‌టీసీ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, డిపార్ట్‌మెంట్ మేనేజర్ కృష్ణమూర్తి, డిప్యూటీ ఆర్ఎం మాధవరావు, అసిస్టెంట్ డిపో మేనేజర్ అశోక్, రెండో పట్టణ ఎస్సై, బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ) సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసీపీఓ), డీసీపీయూ సిబ్బంది, చైల్డ్ హెల్ప్‌లైన్ సమన్వయకర్త, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపల్లి సర్పంచ్, సెక్రటరీ అక్రమాలపై విచారణ జరిపించాలి

మొదటిపేజీ తరువాయి

కొత్తపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్, సెక్రటరీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఉపాధి హామీ పథకం మేట్లను తొలగించి, ఒకే వ్యక్తికి రెండు బాధ్యతలు అప్పగించారని ఆరోపించారు. గతంలో మేట్లుగా ఉన్న వారిని ఎలాంటి నోటీసు, తీర్మానం లేకుండా తొలగించడం నిబంధనలకు విరుద్ధమన్నారు.అలాగే గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కల్వర్టు, బాత్రూమ్ నిర్మాణాలు, డీమఫ్ట్ నిధులతో వేసిన బోర్వెల్ తదితర అభివృద్ధి పనులకు ఎలాంటి తీర్మానం చేయలేదని, అయినప్పటికీ పనులు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్, సెక్రటరీ కలిసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పంచాయతీ పాలనను నిర్వీర్యం చేస్తున్నారని వాపోయారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణపై ముంబైలో పార్లమెంటరీ కమిటీ చర్చలు.!

మొదటిపేజీ తరువాయి





ఈ పర్యటనలో భాగంగా షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సంస్థలను కమిటీ సందర్శించింది. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంది. అనంతరం సంస్థల ఉన్నతాధికారులు, యాజమాన్యాలతో చర్చలు జరిపింది.ఈ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్ల అమలు, ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని కమిటీ ప్రస్తావించింది. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, వారసత్వానికి ప్రతీకలైన ముంబై దాదర్‌లోని ఇందు మిల్ ప్రాజెక్ట్, చైత్యభూమిని సందర్శించే కార్యక్రమంలోనూ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ఆర్థిక సాధికారత కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.సామాజిక న్యాయం సాధనే లక్ష్యం.. అణగారిన వర్గాలకు సమాన హక్కులే ధ్యేయంగా పార్లమెంటరీ కమిటీ పర్యటన కొనసాగింది.

నడిగడ్డ రెడ్డి సేవా సమితి నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల అభినందనలు!

- పేద రెడ్ల సంక్షేమం, విద్యాభివృద్ధికి కృషి చేయాలి: చల్లా వెంకట్రామిరెడ్డి

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన ప్రతినిధి)

గద్వాలనడిగడ్డ రెడ్డి సేవా సమితి జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగేసమితి అభివృద్ధికి సభ్యులంతా ఐక్యంగా పనిచేయాలని, పేద రెడ్డి కుటుంబాల అభ్యున్నతితో పాటు నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నసమితి నూతన అధ్యక్షుడిగా పి. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె. పరమేశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడికి నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



చేయూత ఆసరా పెన్షన్ మంజూరు ప్రాసీడింగ్స్‌ను మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష కి వినతి అందజేసిన బిజెపి కౌన్సిలర్లు..

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

గద్వాల మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న చేయూత ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్స్‌ను ప్రస్తుతం ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేస్తున్నట్లు తెలియడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అధికారిక పత్రాల పంపిణీ సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల ద్వారానే పారదర్శకంగా జరగాలని గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని పెన్షన్ మంజూరు ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే కార్యాలయంలో కాకుండా మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి, సంబంధిత వార్డు అధికారుల పర్యవేక్షణలో లబ్ధిదారులకు అందజేయాలని భారతీయ జనతా పార్టీ గద్వాల మున్సిపల్ కౌన్సిలర్లు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ కుమ్మరి శీను, కౌన్సిలర్లు రామాంజనేయులు ,చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ వెంకటబండల రాములు, తదితరులు హాజరయ్యారు.



కుట్కనూరు పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని కలెక్టర్‌కు వినతిపత్రం

త్వరలో ప్రభుత్వ టీచర్ లేదా విద్యా వాలంటీర్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం కుట్కనూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని కోరుతూ కుట్కనూరు మాజీ సర్పంచ్ బెంజిమెన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామంలోని పాత, కొత్త ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు కొత్త పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగాఈ వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిని లేదా విద్యా వాలంటీర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ బండె నవాజ్, బీఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బండి వెనక బండి గట్టి కురుమన్న జాతరకు తరలిన భక్తులు







నర్వ నవంబరు 16 ప్రజా జ్యోతి

బండినక బండి గట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండిలో పోతావు కొడుకా కురుమన్న జాతరకు అన్నచందంగా పల్లె జనాల గుండెల్లో నాటుకుని ఆరాధ్య దైవముడైన శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి రాయ జాతర ఉద్ధాలోత్సవానికి సోమవారం నర్వ మండల కేంద్రం మీదుగా మక్తల్ మండలం ఊట్కూరు మండలం నారాయణపేట మండలాల నుండి రైతులు ఎద్దుల పండ్లపై, ట్రాక్టర్ల. పైన ప్రత్యేక వాహనాల్లో కుటుంబ సమేతంగా కురుమన్న జాతర ఉద్దాల లోత్సవానికి బయలుదేరారు

, కొండల పై వెలసిన శ్రీశ్రీశ్రీ కురుమూర్తిరాయ

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే ఎంతో పేరుగాంచిన పేదల ఆరాధ్య దైవం మహానుభావుడు శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి నారాయణపేట జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపురం గ్రామ గుట్టలలోని కొండల్లో స్వయంభుగా వెలసినట్లు చరిత్రలు చెబుతున్నాయి, ఈ ప్రాంత ప్రజలకు ప్రతి సంవత్సరము పంటలు ఇంటికొచ్చే సమయంలో నవంబర్ డిసెంబర్ నెలలోనే నెల రోజులపాటు ఈ జాతర కొనసాగుతుంది, ఈ జాతరకు మక్తల్ నియోజకవర్గం ప్రజలు కుటుంబ సమేతంగా ఈ జాతర ఉత్సవాల్లో పాల్గొని తమ తమ మొక్కులను తీర్చుకుంటారు ఇక్కడ ప్రత్యేకంగా మట్టి కుండలో దాసంగాల తో కురుమూర్తి స్వామికి నైవేద్యాలు సమర్పించి ముక్కులు తీర్చుకుంటారు, మరికొందరు మొక్కుబడి ఉన్నవాళ్లు తలనిలాలు తీసుకుని కురుమూర్తి స్వామివారిని దర్శించుకుంటారు.



ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

- గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు.

- రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలి.

- విబి జిరాంజీలో జలసిరి పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి.

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఈనెల 19న ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.సోమవారం క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ, విబి జిరాంజీ పనులు, రబీ సాగు, చేయూత పెన్షన్లు, ఎస్ఐఆర్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా, జీవిత బీమా భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. అదేవిధంగా ఆదాయంతో సంబంధం లేకుండా తెల్ల రేషన్ కార్డు దారులతో పాటు ఇతర అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులేనని, కుటుంబాలన్నింటినీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పరిధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు అమలులో ఉన్న వివిధ బీమా పథకాలు కొన్ని వర్గాలకు, కొన్ని శాఖలకు మాత్రమే పరిమితమయ్యాయని, అందుకు భిన్నంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. అలాగే దురదృష్టవశాత్తు కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలియజేశారు.

(ప్రతి కుటుంబం వివరాలను నమోదు చేయాలి.)

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే ద్వారా సేకరించిన కుటుంబాల వివరాలు, పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను కూడా సర్వే సమాచారం ఆధారంగా పరిశీలించి, పథకం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే గ్రామాలు, వార్డులలో అవసరానికి అనుగుణంగా ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేసి, కుటుంబాలన్నీ తమ వివరాలను నిర్దేశిత ఫామ్ లో సులభంగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా18-59 ఏళ్లలోపు వారందరూ ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. అలాగే నమోదు కేంద్రాల్లో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి, కుటుంబాల వివరాలను పరిశీలించి బీమా దరఖాస్తులను నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా నమోదు కేంద్రాల వివరాలు, తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. బీమా పథకంలో నామినీల ఎంపికకు సంబంధించి కుటుంబాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలన్నారు. బీమా మొత్తానికి ఒకరిని నామినీగా ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకొని తమకు నచ్చిన విధంగా బీమా మొత్తాన్ని పంపిణీ చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. అదేవిధంగా
దరఖాస్తులను పూర్తి చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అందులోని వివరాలను పూర్తిగా చదివి వినిపించి, వారికి అర్థమయ్యేలా వివరించిన తర్వాతే సంతకాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాము ఏ పథకం కోసం సంతకం చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియాలని ఆదేశించారు.

(ప్రతి ఇంటికీ పథకం సమాచారం చేరాలి.)

నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాలు, పట్టణాల్లో పథకం అమలుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయాలన్నారు. అవసరమైన ప్రచార సామగ్రిని అందుబాటులో ఉంచి, ప్రతి కుటుంబానికి పథకంపై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వం ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలాగేమండలాల్లో ఎంపీడీవోలు క్యాంపుల నిర్వహణకు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. అదేవిధంగా సర్పంచులు, కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సంబంధిత అధికారులకు ఈ పథకం విజయవంతం కావడానికి సహకరించేలా అవగాహన కలిగించాలన్నారు. దరఖాస్తుపై అర్హుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని అవసరమైన ఆధార్, రేషన్ కార్డులను తన వెంట ప్రజలు తీసుకొచ్చేలా ముందుగానే సూచించాలన్నారు.

(రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలి.)

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున జిల్లాలోని రిజర్వాయర్లలో ఉన్న కొద్ది పాటి జలాలను వచ్చే వర్షాకాలం వరకు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కాబట్టి రబీ సీజన్లో రైతులెవ్వరు ఎట్టి పరిస్థితుల్లో వరి సాగు చేయవద్దన్నారు. అదేవిధంగా తమ పొలాల్లోనీ బోరు, బావుల్లో నీటి లభ్యత ఆధారంగా పప్పు దినుసులు, కూరగాయలు వంటి ఆరుతడి పంటలు సాగు చేయవచ్చన్నారు. అలాగే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, యంత్రాల విషయంలో సంబంధిత ఏఈఓ లు, ఇతర అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ సహకరించాలని ఆదేశించారు.

(విబి జీరాంజీ పనులను పెద్ద ఎత్తున కల్పించాలి.)

కరువు పరిస్థితుల్లో రైతు కూలీలకు పెద్ద ఎత్తున విబి జీరాంజీ పనులను కల్పించాలని, ఎవరూ కూడా వలస పోయే పరిస్థితి రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జలసిరి కార్యక్రమాల్లో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతలు వంటి జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విబి జిరాంజీలో ప్రతి గ్రామపంచాయతీలో రూ.1.0 కోటి విలువైన



పనులను చేసుకునేందుకు అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే చేయూత పెన్షన్లకు అర్హత సాధించిన వారందరికీ మంజూరు పత్రాల అందజేత ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

(అర్హులైన వారందరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు.)

ఎన్నికల సంఘం తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేసేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు ఉండేలా సంబంధిత అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి డిగ్రీ ఉత్తీర్ణులై మూడేళ్లు పూర్తయిన వారందరికీ ఓటు హక్కు కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇప్పటికే ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారందరూ తమ డిగ్రీ మెమో, ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్ పత్రాలను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో ఆన్లైన్ లో చేసిన దరఖాస్తుకు జత చేసి అధికారులకు సమర్పించాల్సి ఉన్నందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు పొందేందుకు అప్లై చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పలు శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండల ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు

- రెవెన్యూ సమస్యలపై నాలుగు దరఖాస్తులు

-పజల నుంచి సమస్యలు స్వీకరించిన, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ గౌడ్

చిన్నంబావి, నవంబరు 17 (ప్రజాజ్యోతి)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజల నుంచి నాలుగు దరఖాస్తులు అందాయి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధికారులను ఆశ్రయించారు.రెవెన్యూ సమస్యలకు సంబంధించి వినతిపత్రాలు సమర్పించారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్,ఎంపీఓ రామస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించారు. మొత్తం నాలుగు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి మరో నాలుగు దరఖాస్తులు అందాయి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాధితులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రజల నుంచి స్వీకరిశీచిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సమస్యల స్వభావాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని



తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజావాణి మంచి వేదికగా ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు బాధ్యతగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి తో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన

- ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడ

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలంలో యాపదిన్నె గ్రామానికి చెందిన రహేలమ్మ జాన్ మిల్టన్ మరియు అయిజ పట్టణానికి చెందిన బి .ధనలక్ష్మి శేఖర్(ఏ.ఎస్.ఐ పోలీస్ డిపార్ట్మెంట్) ఆహ్వానం మేరకు సోమవారం అయిజ పట్టణ కేంద్రంలో ఎస్. ఆర్. ఆర్ కన్వెన్షన్ హాల్ నందు రవికుమార్ వెడ్స్ జాన్ స్వాతి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుందర్ రాజు , బిఆర్ఎస్వి జిల్లా కో- ఆర్డినేటర్ కురవ పల్లయ్య , బిఆర్ఎస్వి అయిజ మండల అధ్యక్షుడు మత్తలి , కుట్కనూరు మాజీ సర్పంచ్ బెంచిమెన్ , మాజీ సర్పంచ్ రాజు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు.



చంద్రకళ ఆచూకీ తెలపడంలో నిర్లక్ష్యం వహించిన కోదండపురం ఎస్ఐ

- జిల్లా ఎస్పీకి ఎస్ఐ పై ఫిర్యాదు చేసిన చైతన్య మహిళా సంఘ అధ్యక్షురాలు అమ్మాయి తల్లిదండ్రులు

ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) నవంబర్16:

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం సాసనుల్ గ్రామానికి చెందిన వి.సువర్ణ కౌట్లయ్య దంపతులకు చెందిన వి. చంద్రకళ (17)సంవత్సరాలు సాసనూలు గ్రామం ఎర్రవల్లి మండలం జోగులాంబ గద్వాల జిల్లాలో నివసిస్తున్నారు. వి.చంద్రకళ 17 సంవత్సరాల మైనర్ అమ్మాయినీ అదే గ్రామానికి చెందిన చిన్న గోకారీ కొడుకు ఎలీషా అనే వ్యక్తి 28-10-2026 వ రోజున అమ్మాయిని ట్రాప్ చేసి తీసుకెళ్లడు. అందుకు సహకరించిన 5 గురు వ్యక్తులపై కోదండపురం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా వారి మీద ఎస్సై,ఎఫ్ ఐ ఆర్ నె 118/2026 నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం దర్యాప్తు చేస్తమనీ చెప్పి ఇంతవరకు ఎలాంటి విచారణ చర్యలు తీసుకోలేదు.మేము పిర్యాదు చేసిన14వ రోజులకి ఎస్సై ఊర్లోకి రావడం జరిగింది.ఈ సమస్య పట్ల ఇంతా నిర్లక్ష్యం వ్యవహరిస్తూన్న ఎస్సై పై తగు విచారణ జరపాలని చంద్రకళ ఆచూకీ వారి కుటుంబ సభ్యులకు తెలపాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది.20 రోజులు కావస్తున్న ఇంతవరకు అమ్మాయి ఆచూకీ తెలియలేదు.పోలీసులు పదేపదే అమ్మాయి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడుతున్నారు కానీ అబ్బాయి తల్లిదండ్రులను పిలవడం లేదు.20 రోజులైనా ఆచూకీ తెలియకపోవడంతో అమ్మాయి తల్లిదండ్రులు,తమ కూతురిని చంపేసినారేమో అని భయపడుతున్నారు. సోమవారం ప్రజావాణిలో చైతన్య మహిళా సంఘం, అమ్మాయి తల్లిదండ్రు లు జిల్లా ఎస్పీ ని కలవగా రెండు రోజుల్లో ఎలిషాను అదుపులోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎస్సై నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ, మైనర్ అమ్మాయి ఆచూకీ దొరకకపోతే కోదండాపురం పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తామని సి ఎం ఎస్ అధికారులకు విజ్ఞప్తి చేస్తుంది. రేవతి జిల్లా అధ్యక్షురాలు,వెంకటమ్మ, కీర్తి,సభ్యులు చైతన్య మహిళా సంఘం గద్వాల జిల్లా.



ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత.. ఇద్దరితోనే 80 మంది విద్యార్థులకు బోధన!

- ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి..

- కలెక్టర్‌ను ఆశ్రయించిన విద్యార్థులు, తల్లిదండ్రులు

ఆలంపూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలంలోని కురవపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయి. 8వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 80 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే విద్యాబోధన చేస్తున్నారు. గతంలో 150 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన అందడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై పలుమార్లు విద్యాశాఖ అధికారులకు విన్నవించినా పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. దీంతో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు వచ్చారు. కలెక్టర్ ఆఫీస్ కు వచ్చారు అదేవిధంగా ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వం ప్రచారం చేస్తుండగా, మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను ఎందుకు పరిష్కరించడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి కురవపల్లి ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని కోరారు అలాగే. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యాబోధన అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.



తెల్లబంగారానికి టోపీ..

తూకంలో దళారుల మాయాజాలం రైతుల నిఘాతో బయటపడ్డ మోసం..

వాహనాలను అడ్డుకుని ఆందోళన..

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూరు గ్రామంలో పత్తి కొనుగోళ్లలో దళారుల భారీ మోసం వెలుగులోకి వచ్చింది. తూకంలో వ్యత్యాసం చూపి రైతులను నిలువునా ముంచే ప్రయత్నం చేసిన దళారులను బాధిత రైతులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని నిలదీశారు.

(అసలేం జరిగింది?..)

పూడూరు గ్రామానికి చెందిన సుమారు 25 నుండి 30 మంది రైతులు తమ పంటను స్థానిక దళారులకు విక్రయించారు. అయితే, బయట వేబ్రిడ్జిపై తూకం వేసిన బరువుకు, దళారుల కాంటాకు మధ్య భారీ తేడా రావడంతో రైతులు అవాక్కయ్యారు అదేవిధంగా. ఒక రైతు పత్తి బయట 66 క్వింటాళ్లు తూకం రాగా, దళారీ వద్దకు వచ్చేసరికి కేవలం 38 క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు చూపించారు అలాగే. మరో రైతుకు సంబంధించి బయట 105 క్వింటాళ్లు తూకం రాగా, దళారీ కాంటాలో 86 క్వింటాళ్లు మాత్రమే నమోదైంది. ఇక్కడ ఒక్క రైతు వద్దే ఏకంగా 19 క్వింటాళ్ల పత్తి తక్కువగా చూపి, ప్రస్తుత మార్కెట్ ధర (క్వింటాకు రూ. 9,500) ప్రకారం దాదాపు రూ. 1.80 లక్షలు కాజేసే ప్రయత్నం చేశారు అదేవిధంగా.డబ్బులివ్వకుండా పరారైన దళారులు.తూకంలో మోసాన్ని రైతులు ముందే పసిగట్టడంతో దళారులు అప్రమత్తమయ్యారు. కొనుగోలు చేసిన పత్తికి అడ్వాన్స్ రూపంలో కొంత నగదు ఇస్తామని రైతులను నమ్మించి, అక్కడి నుండి జారుకున్నారు. మరోవైపు రైతులకు పూర్తి డబ్బులు చెల్లించకుండానే పత్తిని రెండు బొలెరో వాహనాల్లో లోడ్ చేసి తరలించే ప్రయత్నం చేయగా, ఆగ్రహించిన రైతులు ఆ వాహనాలను గ్రామంలోనే అడ్డుకున్నారు. అలాగేనేతల తీరుపై రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు అదేవిధంగాఈ వివాదంలో స్థానిక రాజకీయ నేతల వ్యవహారశైలిపై గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అలాగే సాయంత్రం వరకు రైతులకు న్యాయం చేస్తామని నమ్మబలికిన కొందరు నేతలు, ఆ తర్వాత మాట మార్చారని రైతులు ఆరోపించారు అదేవిధంగా. పట్టుబడిన రెండు బొలెరో వాహనాలను గ్రామ పంచాయతీ/సర్పంచ్ కార్యాలయం వద్ద భద్రపరచాలని రైతులు కోరగా, అలంపూర్ ప్రాంతానికి చెందిన ఒక నేతకు చెందిన అనుచరులు వాహనాలు కావడంతో వాటిని అక్కడ ఉంచడానికి ఓ స్థానిక నేత నిరాకరించడం వివాదాస్పదమైంది అలాగే.న్యాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులే దళారులకు పత్తాసు పలుకుతూ, వారిని కాపాడేందుకు పావులు కదుపుతున్నారని గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

(కలెక్టర్ స్పందించాలని వేడుకోలు..)

జులకల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ అక్రమాలకు పాల్పడినట్లు రైతులు పేర్కొంటున్నారు. దీనిపై మార్కెటింగ్ శాఖ



అధికారులు తక్షణమే వారిని అదుపులోకి తీసుకుని తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై ప్రత్యేక చొరవ తీసుకుని, తూకంలో మోసాలకు పాల్పడుతున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పూడూరు రైతులు డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య కార్మికుడిపై దాడి.. నర్సిరెడ్డిపై చర్యలకు ఐఎఫ్‌టీయూ డిమాండ్!

- కులం పేరుతో దూషించి దాడి చేశారని

కలెక్టర్‌కు ఫిర్యాదు

గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 16:

జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం పగుంట గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుడు తిమ్మప్పపై దాడి చేసి కులం పేరుతో దూషించిన నర్సిరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు కార్తీక్ డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.బాధితుడికి న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కొండాపురం నర్సింలు, తిమ్మప్ప,కర్ణప్ప, పరమేశు,భజరప్ప తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే తండ్రి బండ్ల.వెంకట్రామిరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా మాజీ ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా,గద్వాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తండ్రి దివంగత బండ్ల.వెంకట్రామిరెడ్డి 5వ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజ్వారం తిరుమలేష్,తప్పెట్ల మోర్స్ తిమ్మప్ప, తాటికుంట తిరుమల్ తదితరులు వెంకట్రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





మల్దకల్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వేలం ద్వారా రూ.28.33 లక్షల ఆదాయం

మల్దకల్ నవంబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ ఆదిశిలా క్షేత్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన టెంకాయలు, తలనీలాల బహిరంగ వేలం ద్వారా దేవస్థానానికి రూ.28,33,776 ఆదాయం సమకూరింది.టెంకాయల వేలంలో మల్దకల్ గ్రామానికి చెందిన పూజారి రూ.25,05,999లకు వేలం దక్కించుకున్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ.2,46,999 అధిక ఆదాయం వచ్చినట్లు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఆలయ ఏవో సత్య చంద్రారెడ్డి తెలిపారు.అదేవిధంగా తలనీలాల బహిరంగ వేలంలో నాగర్ కర్నూల్‌కు చెందిన దాసరి రామకృష్ణ రూ.3,27,777లకు హెచ్చు పాటదారుగా నిలిచి వేలాన్ని దక్కించుకున్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి తలనీలాల వేలం ద్వారా రూ.10,278 అదనపు ఆదాయం సమకూరినట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఆలయ సిబ్బంది,పూజారులు తదితరులు పాల్గొన్నారు.



నేడు మూడు మండలాల్లో చేయూత పింఛన్లు పంపిణీ

- సభా స్థలాన్ని పరిశీలించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల నారాయణరెడ్డి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.



కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన 1,294 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం చేయూత ఆసరా పింఛన్లు మంజూరు చేసింది. ఈ పింఛన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను నవంబర్ 17వ తేదీన పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారులకు అందజేయనున్నారు, మంగళవారం ఉదయం 11 గంటలకు వీపనగండ్ల మండల కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. పానగల్ మండలంలో 581 మందికి, వీపనగండ్ల మండలంలో 349 మందికి, చిన్నంబావి మండలంలో 364 మందికి కలిపి మొత్తం 1,294 మందికి పింఛన్లు మంజూరయ్యాయి, ఈ నేపథ్యంలో కార్యక్రమ నిర్వహణ కోసం మన కేంద్రంలో ఏర్పాటు చేయనున్న సభా స్థలాన్ని వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల నారాయణరెడ్డి పరిశీలించారు. సభకు అవసరమైన ఏర్పాట్లు, వసతుల గురించి అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పానగల్ ఎంపీడీఓ గోవిందరాజులు, వీపనగండ్ల ఎంపీడీఓ నర్సింహులు, బొల్లారం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్, వెంకటేష్, సమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, నక్క వెంకటయ్య, కావలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తం కృష్ణయ్య చేతుల మీదగా ప్రచార జీపు యాత్ర ప్రారంభం

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఈనెల 19న నిర్వహించనున్న ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్నికి సంబంధించి ప్రచార జీపు యాత్రను ప్రజా ఉద్యమ నాయకుడు ఎత్తం కృష్ణయ్య సోమవారం జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గాయకుడు, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిప్రదాత గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా దివంగత గద్దర్ కుమార్తె, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ గుమ్మడి వెన్నెల గద్దర్, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రజా గాయకుడు కామ్రేడ్ సంజీవ్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం, గద్దర్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ శర్మ తదితర ప్రముఖులు పాల్గొంటారని వెల్లడించారు. ఇట్టి కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజా ఉద్యమకారులు, కళాకారులు ప్రజా సంఘాల నాయకులు అభిమానులు భారీగా తరలిరావాలని గద్దర్ ఆశయాలు, ప్రజా ఉద్యమాల్లో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితోనే సాధ్యం

- ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా ప్రతి కుటుంబానికి భరోసా

వెల్దండ(ప్రజా జ్యోతి) నవంబర్ 16:

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధితోపాటు గ్రామాలు, తండాల అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంతోనే సాధ్యమవుతోందని సర్పంచ్ మమత లక్ష్మణస్వామి, నారాయణరెడ్డి యువసేన నాయకులు జర్పుల శ్రీనునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఐమాక్స్ లైట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తూ, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఎంతో భరోసా కల్పించనుందని వారు అన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా ఆపద ఎదురైనప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకం ఉపయోగపడుతుందని . ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



పలు నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న అలంపూర్ నియోజకవర్గ మాజీ జెడ్పిటిసి.వడ్డేపల్లి శ్రీనివాసులు

- వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ

- ఉమ్మడి వడ్డేపల్లి మండల యువజన నాయకులు వడ్డేపల్లి అజయ్ కుమార్

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)



వడ్డేపల్లి మండలం కోయిల్‌దిన్నె గ్రామానికి చెందిన రఘునాథ్ ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై, కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి నూతన గృహం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు అనంతరంవడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ వార్డుకి చెందిన కాటేగారి నాగేశ్వరావు ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి నూతన గృహం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో నాయకి బిచుపల్లి, మహేష్, గోకారి,రమేష్,పరుశరాముడు మరియు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 16

వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు సోమవారం ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులకు నూతన పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి వల్లే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్లు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ కొయ్యల పుల్లయ్య, వార్డు సభ్యులు మల్లీశ్వరి రంగనాథం, కిష్టల్, వాణి పురుషోత్తం, కొండల్, మానస రాజు,మంజుల శ్రీనివాస్, కవిత రమేష్, వెంకటేష్, దేవేందర్, రమేష్, శేఖర్, రవీందర్ , సీనియర్ నాయకులు మండలమోని కృష్ణ, ఎండి రషీద్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య, తిరుపతి రెడ్డి, ఈదులపల్లి శ్రీను, రేవల్లి రాజు, మట్ట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ మండలంలో మూడు ఇండ్లలో చోరీకి పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులు

వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 16

వెల్దండ మండలంలో గుర్తు తెలియని వ్యక్తులు ఒకేరోజు మూడు ఇండ్లలో చోరీకి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, వెల్దండ గ్రామానికి చెందిన దార రాములు అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం సమయంలో తాండ్ర గ్రామంలో నివాసం ఉంటున్న తన కూతురు ఇంట్లో ఉన్న ఒక ఫంక్షన్ కి రాములు తన భార్య ఇద్దరు కలిసి తమ ఇంటికి తాళం వేసి తాండ్ర గ్రామానికి వెళ్లి, సోమవారం ఉదయం 7 గంటలకి వచ్చి చూడగా తన ఇంటికి వేసిన తాళం విరిగి ఉండడం చూసి అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో బెడ్ రూమ్ లో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న అందులో ఉన్న 9000/- లను మరియు సమీపంలో ఉన్న వెంకటయ్య అనే ఇంటిలో కూడా ఒక మొబైల్ ఫోను మరియు అలివేలు అనే ఆమె ఇంట్లో 1500 రూపాయలు కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా పోలీసులు తెలియజేశారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన

కాంగ్రెస్ నాయకుడు బి. రామచంద్రారెడ్డి

పెబ్బేరు నవంబర్16 ప్రజాజ్యోతి



పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరం లాంటిదని రంగాపురం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రామచంద్రారెడ్డి అన్నారు. పేద కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి మంజూ రయ్యేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం పెబ్బేరు పట్టణంలోని వల్లపు రెడ్డి అనసూయమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన పెన్షన్ల ప్రొసీడింగ్స్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్‌తో కలిసి బి. రామచంద్రారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా రంగాపురం గ్రామానికి చెందిన గుర్రం పద్మ భర్త వెంకటయ్యకు రూ.16 వేల చెక్కు, బోయ కవిత భర్త ఎద్దుల ప్రేమ్ కుమార్‌కు రూ.14 వేల చెక్కును పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా సహాయం కోరిన అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, వార్డు సభ్యులు కటికల ఎల్లస్వామి, మాల సతీష్, దాది రాములు, దేవర్ల అరుణ, బీసుపల్లి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారపోగు వెంకటేష్, నాయకులు దాది రాముడు, బెరికి లక్ష్మయ్య, దాది శేఖర్, గడ్డం బీసుపల్లి, గడ్డం శేఖర్, పాలకొండ నరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులు.. అధికారులుగా అవతారం!

- ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా సెల్ఫ్ గవర్నెన్స్ డే వేడుకలు

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

పుస్తకాలకే పరిమితం కాకుండా పరిపాలనా బాధ్యతలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ విద్యార్థులు తమలోని నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు. పట్టణంలోని హబీబ్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన సెల్ఫ్ గవర్నెన్స్ డే వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా, పాఠశాల నిర్వాహకులుగా, ఉన్నతాధికారులుగా బాధ్యతలు చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. కొందరు విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పాత్రలను పోషించగా, మరికొందరు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల నిర్వహణలోనూ చురుకుగా భాగస్వాము లయ్యారు. విద్యార్థులకు పరిపాలనా వ్యవస్థపై అవగాహన కల్పించడంతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిం చడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వివిధ హోదాల్లో ప్రతిభ కనబరిచి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్



ఫసియోద్దీన్, ప్రిన్సిపాల్ శబానా బేగం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బెనజీర్, షహనాజ్ బేగంతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ సామర్థ్యాన్ని వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరుల నిర్మాణానికి బాటలు వేస్తాయనడంలో సందేహం లేదు.

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మేఘారెడ్డి.

– సంక్షేమ పథకాల అమలులో అర్హులకే ప్రాధాన్యం : స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి.

– పెబ్బేరులో 715 మందికి కొత్త చేయూత పెన్షన్లు మంజూరు : కలెక్టర్ ఆదర్శ్ సురభి.

– లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

పెబ్బేరు, నవంబర్16 ప్రజాజ్యోతి

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ, మండల పరిధిలో నూతనంగా మంజూరైన 715 చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వు ప్రతులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. పెబ్బేరులోని వల్లపు రెడ్డి అనసూయమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రజా ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు చేస్తోందన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మరో 276 ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకు సుమారు రూ.9.50 కోట్ల పెన్షన్లు అందిస్తుండగా, కొత్త పెన్షన్లతో కలిపి ఈ మొత్తం సుమారు రూ.11 కోట్లకు చేరిందన్నారు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజన ద్వారా కుటుంబ పెద్ద మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు.రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆర్థిక భారాలు ఉన్నప్పటికీ హామీలను అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గెజిటెడ్ అధికారుల పరిశీలన అనంతరం అర్హులను గుర్తించి పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశామన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటికే సుమారు 70 వేల మందికి నెలకు రూ.17 కోట్ల పెన్షన్లు అందుతున్నాయని, తాజాగా మరో 8,500 మంది కొత్త లబ్ధిదారులు చేరారని తెలిపారు. పెబ్బేరు మండల, మున్సిపాలిటీ పరిధిలో గతంలో 5,250 మంది పెన్షన్లు పొందుతుండగా, తాజాగా మరో 715 మందికి పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.అనంతరం నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలతో పాటు స్మార్ట్ రేషన్





కార్డులు,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అతిథులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు శివసాయి, తాటికొండ కృష్ణ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎల్ నీ నో కారణం గా జిల్లా లో అగ్రికల్చర్ కశీటెన్జెన్సీ ప్లాన్ ఏర్పాటు చెయ్యాలి

పెబ్బేరు నవంబర్16 ప్రజాజ్యోతి

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్‌నేడు వనపర్తి పట్టణం లో వనపర్తి నియోజకవర్గ కశీటెన్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావం తో కరువు ముప్పు రైతులను ఆదుకోవడం లో ప్రభుత్వం నిర్లక్ష్యం చెయ్యరాదని కోరారు. వర్ష పాతం లో మార్పులు చోటు చేసుకొని వ్యవసాయ రంగం పై ప్రభావం పడే అవకాశం ఉన్న నేపద్యంలో కరువు ముప్పు ఎదురుకునే ప్రాంతాలపై ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యంగా వ్యవసాయ రంగం లో ఆధారపడే కుటుశీబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తున్న వాతావరణ పరిస్థితి లు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం కరువు ప్రాంతాలలో ఉన్న రైతులకు పంట బీమా వ్యవసాయ సలహాలు, ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయాలి. ఈ అంశం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి వనపర్తి లో వ్యవసాయ ప్రాంతాల రైతులకు బరోస కలిగించాలని జిల్లా లో ఎంత మంది రైతులు ఎన్ని ఎకరాలలో ఏమి సాగుచేస్తున్నారని తెలుసుకొని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి వ్యవసాయ వ్యూహం ఏర్పాటు చెయ్యాలనీ కోరారు.



జిల్లా గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులుగా ఆర్. రవీందర్ బాధ్యతల స్వీకరణ

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

మహబూబ్‌నగర్ జిల్లా గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులుగా ఆర్. రవీందర్ పూర్తి అదనపు బాధ్యతలతో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆదిలాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆయనను డిప్యూటేషన్‌పై మహబూబ్‌నగర్‌కు నియమిస్తూ గనులు, భూగర్భ శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో గనులు, భూగర్భ శాఖ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, శాఖాపరమైన అంశాలపై చర్చించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.



జాతీయ తైక్వాండో పోటీలకు రాజేష్ ఎంపిక

వనపర్తి, నవంబరు 16 (ప్రజాజ్యోతి):

గద్వాలలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన 70వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో కొత్తకోట మండలానికి చెందిన ఎస్. రాజేష్ సత్తా చాటాడు. అండర్-14, 38 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి, డిసెంబరులో నాగాలాండ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాజేష్‌ను మాస్టర్ వి. శివశంకర్, టీఎస్‌టీఏ కార్యదర్శి శ్రీహరి, వనపర్తి తైక్వాండో అసోసియేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చర్యలు చెపట్టాలి

- నిర్దేశిత సిలబస్ ను సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్





నాగర్ కర్నూల్ : నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల,నర్సాయపల్లి,మంతటి గ్రామాలలోని ప్రాథమిక,జిల్లా పరిషత్ పాఠశాలలను జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ సోమవారం సందర్శించి తనిఖీ చేసి పాఠశాలల్లో విద్యా బోధన,ఉపాధ్యాయుల హాజరు,విద్యార్థుల హాజరు శాతం,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తనిఖీలో భాగంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో నేరుగా మాట్లాడి చదవడం,రాయడం,గణిత సామర్థ్యాలనుపరీక్షించి తరగతులవారీగా విద్యార్థుల విద్యాప్రమాణాలను పరిశీలించి,ఆశించిన స్థాయిలో విద్యా సామర్థ్యాలు సాధించేలా బోధన అందించాని ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి,చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని,విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం మంతటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి తరగతుల నిర్వహణ,సబ్జెక్టులవారీగా బోధన,సిలబస్ పూర్తి,పునశ్చరణ,విద్యార్థుల పరీక్షలసన్నద్ధత ఇతర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకుని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తూ,పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించేందుకు చేపడుతున్న కార్యాచరణను సమీక్షించారు.పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక తరగతులను క్రమంతప్పకుండా నిర్వహించాలని,ప్రతి సబ్జెక్టులో విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ,నిర్దేశిత సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాని ఇప్పటివరకు బోధించిన పాఠ్యాంశాలపై తరచూ పునశ్చరణ నిర్వహించడంతో పాటు,నమూనా పరీక్షలు నిర్వహించి పరీక్షలపట్ల ఆత్మవిశ్వాసం పెంపొందించాలని సూచించారు.డిఇఓ వెంట జీసిడిఓ నిర్మల,తదితరులు ఉన్నారు.

కేశవ నగర్‌లో చీకట్లకు చెక్.. సుంకిరెడ్డి సొంత ఖర్చులతో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

ప్రజల విజ్ఞప్తికి తక్షణ స్పందనకాలనీఅభివృద్ధికి అండగా నిలిచిన

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

ప్రజా సమస్యల పరిష్కారంలో మాటలకే పరిమితం కాకుండా చేతల్లో సేవా స్ఫూర్తిని చాటుతున్నారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో రాత్రివేళల్లో వెలుతురు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తన సొంత నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు.కాలనీవాసుల విజ్ఞప్తికి వెంటనే స్పందించి లైట్ల ఏర్పాటు చేయించడంతో రాత్రివేళల్లో రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో పాటు మహిళలు, వృద్ధులు, స్థానిక ప్రజలకు భద్రత పెరగనుంది. ప్రజల అవసరాలను గుర్తించి సొంత ఖర్చులతో మౌలిక సదుపాయాలు కల్పించడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, అభివృద్ధి అంటే పెద్దపెద్ద పనులు చేపట్టడమే కాకుండా ప్రజల నిత్యజీవిత సమస్యలకు పరిష్కారం చూపడమని అన్నారు. ప్రతి కాలనీ, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్షని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.





సేవలకు కాలనీవాసుల ప్రశంసలుతమ కాలనీలో చాలా రోజులుగా నెలకొన్న చీకటి సమస్యకు పరిష్కారం చూపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారానికి స్వయంగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రామకృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నరేష్ చారి, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసులు మల్లేష్, శ్రీనివాస్, వరప్రసాద్, రామకృష్ణ, రాఘవాచారి, కె.రాములు, బి.రాములు, సత్యనారాయణ, విశ్వనాథం, అనంత రాములు, చెన్నయ్య, నరసింహ, బాలు, రామ్మోహన్, లక్ష్మణ్ గౌడ్, ఎన్.శ్రీనివాస్, రాంరెడ్డి శేఖర్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా.!

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై అధికారుల సమీక్ష

- అర్హులైన ఒక్క కుటుంబం కూడా మినహాయించొద్దు.. నమోదు

- ప్రక్రియలో తప్పలకు తావుండకూడదు

అధికారులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో సీపీఓ నర్సింహులుతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. పథకం అమలు, లబ్ధిదారుల గుర్తింపు, నమోదు ప్రక్రియ, క్షేత్రస్థాయి కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాలన్నింటినీ సమగ్రంగా గుర్తించాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా పథకం ప్రయోజనాలకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నమోదు ప్రక్రియలో చిన్న పొరపాటుకూ తావివ్వొద్దు.!

బీమా పొందే వ్యక్తి పేరు, వయస్సు, ఆధార్ వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, నామినీ వివరాలను ఖచ్చితంగా సేకరించాలని సూచించారు. నమోదు సమయంలో ప్రతి అంశాన్ని మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. వివరాల్లో పొరపాట్లు జరిగితే భవిష్యత్తులో బీమా ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు

పథకం ప్రయోజనాలు, నమోదు విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ



పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పథకం అర్హతలు, అవసరమైన వివరాలపై ప్రజలకు స్పష్టత కల్పించాలన్నారు.

రోజువారీ పర్యవేక్షణ తప్పనిసరి

ఎంపీడీఓలు తమ పరిధిలోని గ్రామ పంచాయతీల్లో, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని వార్డుల్లో నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ నమోదు పురోగతిని సమీక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా నమోదు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించి అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీపీఓ నర్సింహులు, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని

- ఈ నెల 17న

సామూహిక సెలవు

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని నేడు పంచాయతీ కార్యదర్శులు మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎం.పీ.డీ.వో చెన్నమ్మ కు సోమవారం సామూహిక సెలవు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కా ర్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు అందించిన ప్ర భుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ లేకపోతే పరిస్థితులు దారుణంగా ఉంటాయన్నారు. ఎంపీలు,ఎమ్మెల్యేలు ఐదు సంవత్సరాలు పని చేస్తే జీవితకాలం పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వాలు జీవితకాలం పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం పెన్షన్ లేకుండా చేయడం సరైంది కాదని అన్నారు. నేడు పని చేస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత జీవితం గడపడం చాలా కష్టంగా మారుతుందని,ప్రభుత్వం వెంటనే సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చే సారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ కార్యాలయ సిబ్బంది జోత్స్నా,వంశీ,మాలతి,పంచాయతీ కార్యదర్శులు వై.బాలరాజ్,పి.మద్దిలేటి,వినయ్,పోల భాస్కర్, అన్వేష్, వీరాచారి,శ్రీనివాసులు,నవీన్,ప్ర శాంత్, సంధ్య, స్వప్నప్రియ, కళ్యాణి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గోడు వినండి.. పరిష్కారంలో జాప్యం చేయొద్దు.!

- క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించాలి

- ప్రజావాణిలో 91 వినతుల స్వీకరణ..

అధికారులకు రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ ఆదేశం

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతగా తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, వాటిలోని సమస్యల తీవ్రతను అర్థం చేసుకోవాలని సూచించారు. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే--రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, గనులు, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించి మొత్తం 91 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నిర్మల, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్‌రెడ్డి, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్



యాదగిరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను ఘనంగా నిర్వహించాలి

– ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దు -- రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

– డిసెంబర్ 11 నుంచి 22 వరకు 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించి విద్యార్థులు, యువత, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలని సూచించారు. సోమవారం మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ తదితరులు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి క్రీడల ఏర్పాట్లపై సమీక్షించారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ప్రతి జిల్లాలో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రారంభోత్సవాలు చేపట్టాలని, పట్టణాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. క్రీడా వేదికలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు 12 రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీలను హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో నిర్వహించనున్నారు. మహబూబ్‌నగర్‌లో కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఖేలో ఇండియా కార్యక్రమంపై అవగాహన కల్పించాలని, విద్యార్థులు, యువత భాగస్వామ్యంతో టార్చ్‌లైట్ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ప్రతి జిల్లాకు ఇప్పటికే రూ.5 లక్షలు విడుదల చేశామని, మరో 15 రోజుల్లో





అదనంగా రూ.5 లక్షలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు వసతి, రవాణా





సౌకర్యాలు, ఇండోర్ స్టేడియంలో మరుగుదొడ్ల నిర్మాణం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ సాయి శివాని, డీఆర్ఓ ఏ. నిర్మల, డీవైఎస్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగింపు

- డి.ఈ.ఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ : నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

మార్చి 2027లో నిర్వహించనున్న ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగించడం జరిగిందని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆలస్య రుసుము లేకుండా 26-11-2026 వరకు.రూ.50ఆలస్య రుసుముతో 08-12-2026 వరకు.200రూపాయల ఆలస్య రుసుముతో 21-12-2026 వరకు,500 ఆలస్య రుసుముతో 04-01-2027వరకు చెల్లించవచ్చని కావున సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిర్ణీత గడువులోగా విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజులు స్వీకరించి,ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లింపులు పూర్తి చేసి విద్యార్థుల వి వరాలను గడువులో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని,గడువు ముగిసిన తర్వాత ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనుమతి లేకుండా విధులకు డుమ్మా.. ఉపాధ్యాయులకు మెమోలు.!

- బాలానగర్ ఎకలవ్య పాఠశాలలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- గైర్హాజరైన ఉపాధ్యాయుల నుంచి వివరణ కోరాలని ఆదేశం

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ఉపాధ్యాయులే విధులకు గైర్హాజరవడంపై అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) మధుసూదన్ నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బాలానగర్‌లోని ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువులు, విద్యా ప్రగతి, బోధనా విధానాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో పలువురు ఉపాధ్యాయులు ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు.దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్, అనధికారికంగా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసి, వారి నుంచి వివరణలు కోరాలని సంబంధిత ఆర్‌సీఓ ను ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన విధి నిర్వహణపై ఆధారపడి ఉంటుందని, బోధనలో ఎలాంటి



నిర్లక్ష్యానికి తావివ్వకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.

బిందు సేద్యంతో నీటి సాగును ప్రోత్సహించాలి

- కూరగాయలు ఆకుకూరల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లాలో 43 శాతం లోటు వర్షపాతం- ప్రస్తుతం జిల్లాలో సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో.. రబీ ప్రణాళికలు సిద్ధం చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశం

నాగర్ కర్నూల్ నవంబర్ 16(ప్రజా జ్యోతి బ్యూరో)

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రబీ సీజన్‌లో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో వ్యవసాయ సాగుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.తక్కువ నీటితో పంటలు సాగు చేసే విధానాలను రైతులకు వివరించి, బిందు సేద్యం ద్వారా నీటిని పొదుపు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. రబీ సీజన్‌లో కూరగాయలు, ఆకుకూరల సాగును ప్రోత్సహించేందుకు ప్రాంతాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావం, రబీ సీజన్ వ్యవసాయ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ.....,
రానున్న రబీ సీజన్‌లో రైతులు నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు సూచనలు అందించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో 43 శాతం లోటు వర్షపాతం నమోదైందని, జిల్లాలోని 13 కరువు మండలాలతో పాటు అన్ని మండలాలు, గ్రామాల వారీగా నీటి వనరులు, సాగుకు అందుబాటులో ఉన్న భూములను పరిశీలించి పంటల సాగుపై స్పష్టమైన ప్రణాళికరూపొందించాలని, జిల్లాలో వ్యవసాయంలో నీటిని పొదుపుగా వినియోగించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. రైతులకు కేవలం కార్యాలయాల ద్వారా సూచనలు ఇవ్వడం కాకుండా క్షేత్రస్థాయికి వెళ్లి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు వేదికలు, గ్రామసభలు, క్షేత్రస్థాయి సమావేశాల ద్వారా రబీ పంటల ప్రణాళిక, నీటి పొదుపు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులపై వివరించాలన్నారు. ప్రతి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండి వారి సందేహాలను



నివృత్తి చేయాలని ఆదేశించారు.బిందు సేద్యం ద్వారా మొక్కల వేర్లకు నేరుగా నీరు అందుతుందని, దీనివల్ల నీటి వృథాను తగ్గించి పంటలను సమర్థవంతంగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. అందువల్ల బిందు సేద్యం పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించి, అర్హులైన రైతులు ఈ విధానాన్నివినియోగించుకునేలా ఉద్యానవన శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రబీ సీజన్‌లో నీటి లభ్యతకు అనుగుణంగా కూరగాయలు, ఆకుకూరల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించి, రైతులకు అవసరమైన విత్తనాలు, సాగు పద్ధతులు, పంటల సంరక్షణపై సలహాలు అందించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు తెలిపారు. రైతులు తమ భూమి స్వభావం, నీటి వసతి, మార్కెట్‌లో పంటలకు ఉన్న డిమాండ్‌ను పరిశీలించి లాభదాయకమైన పంటలను ఎంచుకునేలా మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు.పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులకు అవసరమైన పశుగ్రాసం, తాగునీరు, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా మత్స్య, సహకార, మార్కెటింగ్ శాఖలు కూడా రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.
రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని, వ్యవసాయ రుణాలు, పంటల మార్కెటింగ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రతి



శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన పనులు, రైతులకు కల్పించాల్సిన అవగాహన, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన చర్యలతో కూడిన సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న రబీ సీజన్‌లో వాతావరణ పరిస్థితుల వల్ల రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సలహాలు, సహకారం అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల అధికారి వెంకటేశం, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి (డీడీఎం) చంద్రశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా సహకార అధికారి రఘు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్, డివిజన్ వ్యవసాయ అధికారులు, మండల, క్లస్టర్ స్థాయి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం.!

- ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందన.. బాధితులకు చట్ట ప్రకారం న్యాయం

- ప్రజావాణిలో వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):



ప్రజల సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి, ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు తెలియజేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను పరిశీలించాలని, చట్టప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, బాధితులకు సత్వర న్యాయం అందించడం, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించడం తమ ప్రాధాన్యతలని జిల్లా ఎస్పీ జానకి స్పష్టం చేశారు.

గడువులోగా అంబేద్కర్ విగ్రహం, వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి.!

- బాలానగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్
- డిసెంబర్ మొదటి వారం నుంచి వంతెన అందుబాటులోకి తెస్తాం: కాంట్రాక్టర్ హామీ

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

బాలానగర్ గ్రామం, మండల పరిధిలో కొనసాగుతున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు, జాతీయ రహదారి వంతెన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) మధుసూదన్ నాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా, వాహనదారులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తామని సంబంధిత కాంట్రాక్టర్ అదనపు కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.





విద్యార్థులే ఉపాధ్యాయులు.. అధికారులుగా అవతారం!

- ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా సెల్ఫ్ గవర్నెన్స్ డే వేడుకలు

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

పుస్తకాలకే పరిమితం కాకుండా పరిపాలనా బాధ్యతలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ విద్యార్థులు తమలోని నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు. పట్టణంలోని హబీబ్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన సెల్ఫ్ గవర్నెన్స్ డే వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా, పాఠశాల నిర్వాహకులుగా, ఉన్నతాధికారులుగా బాధ్యతలు చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. కొందరు విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పాత్రలను పోషించగా, మరికొందరు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల నిర్వహణలోనూ చురుకుగా భాగస్వాములయ్యారు. విద్యార్థులకు పరిపాలనా వ్యవస్థపై అవగాహన కల్పించడంతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వివిధ హోదాల్లో ప్రతిభ కనబరిచి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్



ఫసియోద్దీన్, ప్రిన్సిపాల్ శబానా బేగం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బెనజీర్, షహనాజ్ బేగంతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ సామర్థ్యాన్ని వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరుల నిర్మాణానికి బాటలు వేస్తాయనడంలో సందేహం లేదు.

పారిశుద్ధ్య కార్మికుడిపై దాడి చేసిన నర్సిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- కులం పేరుతో దూషించి దాడి చేయడం అమానుషం
- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్
- జిల్లా కలెక్టర్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

ఆలంపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా, కేటీ దొడ్డి మండలం పోగుంట గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్పపై దాడి చేసి, కులం పేరుతో దూషించిన నర్సిరెడ్డి అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ.. నవంబర్ 15వ తేదీ ఆదివారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో గ్రామంలో నీటి సరఫరా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు తిమ్మప్పను నర్సిరెడ్డి అనే వ్యక్తి అడ్డుకుని అనభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, కులం పేరుతో అవమానిస్తూ దాడి చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఈ దాడిలో తిమ్మప్ప చెవి నుంచి రక్తస్రావం జరిగి, సుమారు ఐదు నిమిషాల పాటు స్పృహ కోల్పోయినట్లు వివరించారు అదేవిధంగా. గ్రామ ప్రజలకు సేవలందిస్తూ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై దాడులు చేయడం, కులం పేరుతో దూషించడం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం దారుణమని అన్నారు. అలాగే కార్మికులు ఆత్మగౌరవంతో, ఎలాంటి భయాందోళనలు లేకుండా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

(ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పలు డిమాండ్లతో కూడిన



వినతిపత్రం అందజేశారు.లి)

1. పారిశుద్ధ్య కార్మికుడు తిమ్మప్పపై దాడి చేసిన నర్సిరెడ్డిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 2. కులం పేరుతో దూషించిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి. 3. బాధిత కార్మికుడికి న్యాయం చేసి రక్షణ కల్పించాలి. 4. గ్రామపంచాయతీ కార్మికులను బెదిరిస్తూ విధులకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి. 5. కార్మికుల విధుల నిర్వహణలో అనవసర జోక్యాన్ని అరికట్టాలి. ఈ కార్యక్రమంలో కొండాపురం నర్సింలు తిమ్మప్ప కర్ణప్ప పరమేశు భజరప్ప తదితరులు పాల్గొన్నారు

నాయకులు మాట్లాడుతూ

కార్మికుల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఐఎఫ్‌టీయూ నిరంతరం పోరాడుతుందని జమ్మిచేడు కార్తీక్ స్పష్టం చేశారు.

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి..

పాలమూరులో బైక్ యాత్రకు ఘన స్వాగతం.!

- 16 నియోజకవర్గాల్లో 600 కిలోమీటర్ల యాత్ర.. 60 దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

- తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రామలింగానికి

పాలమూరు యూనివర్సిటీ బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల స్వాగతం

మహబూబ్‌నగర్ (ప్రజా జ్యోతి బ్యూరో):

తెలంగాణలో మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షతో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రామలింగం చేపట్టిన బైక్ యాత్రకు పాలమూరు యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం మెరుగుపడాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. తన యాత్రలో భాగంగా 16 నియోజకవర్గాల్లో సుమారు 600 కిలోమీటర్లు ప్రయాణిస్తూ 60 దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రైతుబంధు, సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలు రైతులకు ప్రయోజనం చేకూర్చాయని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించిన రామలింగం, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని చెబుతున్న ప్రభుత్వం రైతులకు సాగునీరు, విద్యుత్, రైతు భరోసా అందించడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాధించిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని అన్నారు. రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రైతు బాగుండాలని, రైతు బాగుండాలంటే సాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నది తన ఆకాంక్ష అని వెల్లడించారు.ఈ



కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు పవన్, వెంకటేష్, మహేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

అక్షర కాలనీలో ఆధ్యాత్మిక వైభవం..

అంగరంగ వైభవంగా దేవతామూర్తుల ప్రతిష్ఠాపన!

- నూతన ఆలయాల ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న

మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్

(ప్రజా జ్యోతి బ్యూరో):

దేవాలయాలు భక్తికి నిలయాలే కాకుండా సమాజంలో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకలని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ అక్షర కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవా లయ ప్రాంగణంలో నూత నంగా ఏర్పాటు చేసిన పలు దేవతా మూర్తుల విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి





ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా గణపతి, శివాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి, రామాలయం, పోచమ్మ, బొడ్రాయి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తుల సమక్షంలో ఘనంగా జరిగాయి.అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడమే కాకుండా పరస్పర ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులను అభినందించారు. ప్రజలందరిపై ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు మాణిక్య ప్రభు, ఉపాధ్యక్షులు కమలాకర్ రాజు, రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి స్వప్న, కోశాధికారి దాసయ్య, కార్యవర్గ సభ్యులు కృష్ణవేణి, మల్లేష్, శ్రీనివాసులు, శివరాములు, ఆంజనేయులు, రాజు మేస్త్రి, విష్ణు, చందు, నరేష్, వెంకటేష్ మేస్త్రి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

సగరులను బిసి-డి నుంచి బీసీ ఏ కు చేర్చాలి -సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)

సగరులను బిసి-డి నుంచి బీ.సీ-ఏ లోకి చేర్చాలని జిల్లా కలెక్టరేట్ ప్రధానగేటు ముందు సగర సంఘం మం ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాలుగా శారీరక శ్రమను మాత్రమే నమ్ముకొని,నాగరిక సమాజానికి జలాశయాలను, బావులను, చెరు వు కట్టలను,భవన పునాదులను నిర్మించి అందించిన అత్యంత నిస్సహాయ శ్రామిక జాతి సగర జాతి అని,రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల పైగా ఉన్నటువంటి మా సమాజం ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని,ఆర్థిక వెనుకబాటును ఎదుర్కొంటుందని, 1970 వ,సంవత్సరంలో అనంతరామన్ కమిషన్ నాటి సమగ్ర విశ్లేషణ లోపించడం వల్ల సగరులను బీసీడీలో చేర్చడం జరిగింది.అయితే నేటి వాస్తవ పరిస్థితుల్లో బీసీ-డీలో ఉన్న భూస్వామ్య,విద్యా వంతులైన, వ్యాపార,రాజకీయ ఆధిపత్యం కలిగిన కులాలతో మా శ్రామిక సగరబిడ్డలు ఏమాత్రం పోటీ పడలేక విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారని,ఈ చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి రాజ్యాంగంలోని 14, 15 (4),16(4) 38,46 అధికరణ స్ఫూర్తితో సగర కులాన్ని బీసీ-డీ నుంచి తొలగించి బీసీ-ఏ గ్రూపులోకి మార్చుటకు ప్రభుత్వానికి సానుకూల నివేదిక పంపాలని కోరుచున్నామని,సగర సమాజం చారిత్రక,పౌరాణిక నేపథ్యం కలిగిన



ఘనమైన జాతి, పవిత్ర గంగానదిని భూమికి రప్పించిన శ్రమజీవుల చక్రవర్తి శ్రీ భగీరథ మహారాజు వంశీయులుగా మేము గర్విస్తున్నామని ఇలాంటి సందర్భంలో బావులు తవ్వడం,కాలువలు నిర్మించడం,మట్టి పనులు చేయడం,ఉప్పు తయారు చేయడం మా కులవృత్తిని నమ్ముకొని ఇన్నాళ్లు జీవనాన్ని కొనసాగిస్తున్నామని,ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మా జీవన విధానాన్ని గుర్తించి బిసి-ఏలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సగర సంగం జిల్లా అధ్యక్షుడు అల్లం రాములు,రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి,పట్టణ అధ్యక్షుడు కొమ్ములబాలయ్య,తాలూకా అధ్యక్షుడు చిలుక పర్వతాలు, జిల్లా కన్వీనర్ మొల్లతిరుపతయ్య,కొమ్ముల శ్రీనివాసులు, వెంకటయ్య, తిరుపతయ్య,సగర సంగనాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలి: బీఆర్ఎస్ నాయకులు

- సంతోష్ కుమార్ శబరిమల పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్ష

వనపర్తి, నవంబరు 16 (ప్రజాజ్యోతి):

పవిత్ర శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం పాదయాత్రగా బయలుదేరిన బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ కుమార్‌ను ప్రేమ్‌నాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వినోద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల సుబ్బు, మంద రాము, ఎం.డి. అలీమ్, అనుపటి రాము, రాహుల్, వంశీ, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నో ఆశలతో ఇంటికొచ్చిన ఆడబిడ్డ.. తిరిగిరాని లోకాలకు..!

- 17 ఏళ్ల విద్యార్థిని మృతి.. వేధింపులే కారణమంటున్న తల్లిదండ్రులు

- ఉన్నత చదువులతో కుటుంబానికి వెలుగులు నింపాల్సిన కుమార్తె అకాల మరణంతో కన్నీరుమున్నీరైన కుటుంబం

- ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో):

ఆ ఇంట్లో దీపావళి పండుగ వెలుగులు నిండాల్సింది.. కుటుంబ సభ్యుల నవ్వులతో ఇల్లు సందడిగా మారాల్సింది.. ఉన్నత చదువులు చదువుతూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ కుమార్తె రాకతో తల్లిదండ్రుల కళ్లలో ఆనందం వెల్లివిరియాల్సింది. కానీ విధి వక్రీకరించిందో.. వేధింపుల ఆరోపణలు ఆ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టాయో తెలియదు.. పండుగ ఆనందం కాస్తా తీరని శోకంగా మారింది. 17 ఏళ్ల వయసులోనే ఆ విద్యార్థిని కన్నుమూయడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రేమ పేరుతో కొందరు యువకులు వేధింపులకు గురిచేయడంతో మానసిక ఒత్తిడికి లోనై తమ కుమార్తె ఈ నెల 8న ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక సోమవారం (నవంబర్ 16) మధ్యాహ్నం మృతి చెందింది.

చదువులే లోకంగా.. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు.!

దగడపల్లి గ్రామానికి చెందిన ఈ బాలిక ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తుర్కయంజాల్ లోని గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకుని, ప్రస్తుతం హైదరాబాద్‌లో అప్రెంటిస్‌కు సంబంధించిన శిక్షణ పొందుతోంది.చదువులో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలలు కన్న ఆ బాలిక.. దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలనే ఆశతో స్వగ్రామానికి వచ్చింది. కానీ ఆ పండుగే ఆ కుటుంబానికి జీవితాంతం మరిచిపోలేని విషాద జ్ఞాపకంగా మిగిలిపోయింది.

ప్రేమ పేరుతో వేధింపులు.. కుటుంబ సభ్యుల ఆవేదన

తమ కుమార్తెను అదే గ్రామానికి చెందిన బోయ ప్రవీణ్, కుర్వ శేషయ్య, సాకలి రామస్వామి అనే యువకులు ప్రేమ పేరుతో వేధిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని బాలిక తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ వేధింపులు భరించలేక ఈ నెల 8న బాలిక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించి చివరకు ప్రాణాలు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమార్తె మృతికి కారకులైన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కన్నీరుమున్నీరుగా వేడుకుంటున్నారు.

మరో ఆడబిడ్డకు ఇలాంటి పరిస్థితి రాకూడదు.!

ఒక బాలిక ప్రాణం కోల్పోయిన తర్వాత ఆ కుటుంబానికి కలిగిన నష్టం ఎవరూ పూడ్చలేనిది. ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా నిలవాల్సిన వయసులోనే ఆమె జీవితం ముగియడం కలచివేస్తోంది. మైనర్ బాలికల పట్ల వేధింపులు, బెదిరింపులు, మానసిక ఒత్తిళ్లకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు ఎంత తీవ్రంగా పరిగణిస్తున్నారు.? గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు భద్రత కల్పించేందుకు ఎలాంటి ముందస్తు చర్యలు అవసరం.? అనే ప్రశ్నలు ఈ ఘటనతో మరోసారి తెరపైకి వస్తున్నాయి.ప్రేమ పేరుతో వేధించడం ప్రేమ కాదు.. ఎదుటివారి ఇష్టాయిష్టాలను గౌరవించకుండా మానసిక వేదనకు గురిచేయడం తీవ్రమైన సామాజిక సమస్య. ముఖ్యంగా మైనర్ బాలికల భద్రత విషయంలో కుటుంబాలు, విద్యాసంస్థలు, పోలీసులు, సమాజం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

న్యాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం

ఈ విషాద ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి,



కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణల్లోని వాస్తవాలను వెలికితీయాలి. బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి తగిన న్యాయం అందించడంతో పాటు బాలికల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.ఒక తల్లి ఒడిని ఖాళీ చేసిన ఈ విషాదం మరో కుటుంబంలో పునరావృతం కాకూడదు. ప్రతి ఆడబిడ్డ భయంలేకుండా చదువుకోవాలి.. స్వేచ్ఛగా ఎదగాలి.. తన కలలను సాకారం చేసుకోవాలి. అదే ఈ ఘటన సమాజానికి ఇచ్చే అత్యంత ముఖ్యమైన సందేశం.

చిన్నంబావి మండల కేంద్రంలో ముగ్గురిపై పోక్సో కేసు నమోదు

- ప్రేమ పేరుతో వేధింపులు.. పాలిటెక్నిక్ విద్యార్థిని మృతి- వారం రోజుల మృత్యుపోరాటం.. ఆసుపత్రిలో కన్నుమూత

- హైదరాబాద్‌లో చదువుకుంటూ.. పండుగకు సొంతూరికి వచ్చి..- బాలికపై లైంగిక వేధింపులు.. ముగ్గురిపై పోక్సో కేసు

- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు- 17 ఏళ్ల బాలిక మృతికి వేధింపులే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన దగడపల్లి విషాద ఘటన

చిన్నంబావి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

దీపావళి పండుగ ఆ కుటుంబంలో ఆనందాల వెలుగులు నింపాల్సింది.. కానీ విధి పగబట్టి ఆ ఇంట్లో తీరని చీకట్లు అలుముకున్నాయి. పండుగ సెలవులకు సొంతూరికి వచ్చి కుటుంబ సభ్యులతో సరదాగా గడపాలని, తల్లిదండ్రులతో పండుగ సంబరాలు జరుపుకోవాలని ఎన్నో ఆశలు పెట్టుకున్న ఓ విద్యార్థిని జీవితం అర్ధాంతరంగా ముగిసింది. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించి కుటుంబానికి అండగా నిలవాలన్న కలలు కల్లలయ్యాయి. ప్రేమ పేరుతో యువకుడు, అతనికి సహకరించిన మరో ఇద్దరు వేధింపులకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ వేధింపులు భరించలేక క్రిమిసంహారక మందు తాగిన 17 ఏళ్ల పాలిటెక్నిక్ విద్యార్థిని వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు కన్నుమూసింది. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ హృదయవిదారక ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మండలంలో కలకలం రేగింది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ తెలిపారు. చదువుల కోసం ఊరు విడిచి.. పండుగకు సొంతూరికి వచ్చి.. దగడపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యవసాయ కుటుంబానికి చెందిన బాలిక ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో చిన్నప్పటి నుంచే విద్యపై ఆసక్తి కనబరిచింది. తుర్కయంజాల్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసింది. అనంతరం పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువు పూర్తి చేసుకొని, ప్రస్తుతం హైదరాబాద్‌లో అప్రెంటిస్‌షిప్ కోసం శిక్షణ పొందుతోంది. చదువుతోపాటు భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆమె దీపావళి పండుగ సందర్భంగా స్వగ్రామమైన దగడపల్లికి వచ్చింది. నగరంలో చదువుకుంటూ బిజీగా గడిపే ఆమె పండుగ సెలవుల్లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని భావించింది. కానీ స్వగ్రామానికి వచ్చిన ఆమెకు చేదు అనుభవం ఎదురైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ప్రేమ పేరుతో వేధింపులు.. మానసికంగా వేధించినట్లు ఆరోపణలు!అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ (22)తో పాటు కుర్వ నాగశేషయ్య,(45) సాకలి రామస్వామి, (46) అనే వ్యక్తులు ప్రేమ పేరుతో బాలికను వేధిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బాలికను లైంగికంగా వేధించినట్లు కూడా తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. కొంతకాలంగా ఎదురవుతున్న వేధింపులతో బాలిక తీవ్ర మానసిక ఆందోళనకు గురైనట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. పండుగకు సొంతూరికి వచ్చిన సమయంలోనూ వేధింపులు కొనసాగడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైనట్లు ఆరోపిస్తున్నారు.ఈ నెల 8న పురుగుల మందు తాగి.. 16న తుదిశ్వాసవేధింపులు భరించలేక ఈ నెల 8వ తేదీన బాలిక క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వారం రోజుల పాటు చికిత్స అందించారు. అయినప్పటికీ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఈ నెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం ఆమె మృతి చెందింది. చేతికొచ్చిన కూతురు కళ్లముందే విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కూతురి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ కుటుంబానికి ఈ ఘటన కోలుకోలేని దెబ్బగా మారింది.

ఆలస్యంగా వెలుగులోకి.. ముగ్గురిపై పోక్సో కేసు!

వారం రోజుల క్రితం చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో చిన్నంబావి మండలంలో చర్చనీయాంశమైంది. తమ కుమార్తె మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రవీణ్‌తో పాటు కుర్వ శేషయ్య, సాకలి రామస్వామిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. ఈ కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ వెల్లడించారు. బాధితురాలు మృతి చెందిన నేపథ్యంలో కేసులో తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని, నిందితులను మంగళవారం రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధ్యులకు కఠిన శిక్ష పడాలి.. కుటుంబ సభ్యుల డిమాండ్!

తమ కుమార్తె మృతికి కారణమైన వారిని గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా నిలవాల్సిన తమ బిడ్డ వేధింపుల కారణంగా ప్రాణాలు కోల్పోవడం తీరని వేదనగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రేమ పేరుతో మైనర్ బాలికలను వేధించడం, వారి జీవితాలను ప్రమాదంలోకి నెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, బాలికల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.



మైనర్ బాలికల భద్రత ప్రశ్నార్థకమేనా?

చదువుల కోసం పట్టణాలకు, నగరాలకు వెళ్తున్న బాలికలు సెలవుల్లో స్వగ్రామాలకు వచ్చినప్పుడు కూడా వేధింపుల భయంతో గడపాల్సిన పరిస్థితులు తలెత్తడం ఆందోళన కలిగిస్తోంది. మహిళలు, బాలికల రక్షణ కోసం అనేక చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ వేధింపుల ఆరోపణలు వెలుగులోకి వస్తుండటం చర్చనీయాంశంగా మారుతోంది. ఒక బాలిక ప్రాణాలు కోల్పోయిన తర్వాత స్పందించడం కంటే వేధింపులపై ముందుగానే ఫిర్యాదులు స్వీకరించి తక్షణ చర్యలు తీసుకునే వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. దగడపల్లి ఘటనలో నిజానిజాలు వెలుగులోకి రావాలంటే సమగ్ర దర్యాప్తు జరగాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలి.మరో ఆడబిడ్డకు ఇలాంటి పరిస్థితి రాకుండా.. బాలికల భద్రతపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ వెంకటేశ్వర హోటల్‌ను సందర్శించిన ప్రేమ్‌నాథ్ రెడ్డి, వినోద్ గౌడ్

వనపర్తి, నవంబరు 16 (ప్రజాజ్యోతి):

నూతనంగా ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర హోటల్ అండ్ కర్రీస్ పాయింట్‌ను ప్రేమ్‌నాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వినోద్ గౌడ్ సందర్శించారు. హోటల్ నిర్వాహకుడు అనుపటి రాముకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ వ్యాపార రంగంలో రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలతో ప్రజల ఆదరణ పొంది వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నందిమల్ల సుబ్బు, మంద రాము, అలీమ్, వజ్రాల రమేష్, రాహుల్, వంశీ, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

